అనురాగానికి అవధి...

సముద్రాల రామానుజాచార్యులు

హాస్పటల్ డ్యూటీ పూర్తయేసరికి పది గంటలు దాటింది.

కుబుసం విడిచిన పాములా వెన్నెల నిండి, మెలికలు తిరిగిన రోడ్డుమీద కారు డ్రైవ్‌చేస్తూ పోతుంటే ఏవేవో ఆలోచనలు మెదడులోనికి వస్తున్నాయి. వృత్తిలో తృప్తి ఉంది. సేవలోనే శాంతి, ఆత్మానందం ఉన్నాయి. కాని ఒక్కొక్కప్పుడు విసుగు కలుగుతుంది. తన సుఖం కన్నా, తన దగ్గరకు వచ్చిన వారి సుఖం ఆరోగ్యం చూడాలి.

తనకు తీరికెక్కడ?

కెరటాలు తగ్గేదెప్పుడు — సముద్ర విహారానికి—

పోర్టికోలో కారాపి, ఇంట్లోకి వెళ్ళి బట్టలు మార్చుకున్నాడు. అతని అవసరాలు తీర్చడంలో మునిగిపోయింది జానకి. మౌనంగా భోజనం ముగించి మేడమీద వరండాలో వాలుకుర్చీలో మేనువాల్చాడు శేఖర్, ఈ దినం తన దగ్గరకు వచ్చిన కేసుగురించి పునరావృత్తి చేసుకుంటూ.

ప్రసవవేదన అనుభవిస్తూ, మెలికలు తిరిగిపోతూ చావు బ్రతుకుల్లో ఊగిసలాడే సమయంలో తీసుకువచ్చారామెను. చూడడంతోనే ప్రమాద పరిస్థితిని గుర్తించి స్పెషల్ వార్డులో జాయిన్ చేసుకొన్నాడు. బలహీనతవల్లా, రక్తం తక్కువవడంవల్లా ప్రసవం కష్టమయింది. చివరిదశలో వచ్చినా ప్రమాదం లేకుండా తప్పింది. తల్లీ బిడ్డ క్షేమంగా ఉన్నారు. అదే తృప్తి తనకి. తన భార్య ప్రసవం నాటి పరిస్థితి అంతే. కానీ, తల్లినో పిల్లనో ఒక్కరినే బ్రతికించుకోవాలి. అందుకే డాక్టరు రాజు సాయంతో జానకిని బ్రతికించుకున్నాడు. బిడ్డ దక్కలేదు. తన అనురాగానికీ, ప్రేమకీ ప్రతిరూపైన జానకి లేందే తను బ్రతకలేడు. కాని, మళ్ళీ సంతానవతి అయితే మాత్రం దక్కదామె. డాక్టరుగా తనకి తెలుసు— మూర్ఖంగా భవిష్యత్తుకి ఊహలు విడువ లేదు.

పర్యవసానం?

రాజు డాక్టర్ ద్వారా ఆపరేషన్ చేయించుకున్నాడు, తను. ఈ రహస్యం తమ మధ్యనే వుండిపోయింది. పిల్లలు

లేకపోయినా, విచారం బయటకు రానీయడు తాను. జానకికీ విషయం తెలీనివ్వకుండా మెలకువగా కాలాన్ని గడుపుకొస్తున్నాడు. తన విచారాన్ని తెలియనీకుండా తన గుండెల్లో పిల్లలు కలగలేదనే వేదనను కుక్కుకుంటూ, మనసులోనే బాధపడుతుందామె. ఆమెకు ఎంత సహనం! ఆలోచిస్తున్న [illegible]కు జానకి రాక తెలియలేదు. పక్కలు సర్ది, లోపలకి పిలిచిన ఆమెను చూస్తే ఆ ఆదరణకు అనిర్వచనీయమైన అనుభూతి కల్గుతుంది తనకు.

"ఏమిటండీ, వచ్చిన దగ్గర్నుంచీ ఒకటే ఆలోచనలు? కేసేదయినా ప్రమాదస్థితిలో వుందా?" అంది దగ్గరకి వచ్చి.

"లేదు జానకీ."

"మరి ఏమిటీ మౌనం, పరధ్యానం?"

"నువ్వు వచ్చేవరకు ఏంతోచక అలా వున్నానంతే. భోంచేసావా!"

"లేదండీ. వంట్లో కొంచెం నలతగా వుంది. అంతే."

"ఇంజక్షన్ యిచ్చేదా?" అన్నాడు తక్షణ.

"మీ డాక్టర్లకు రోగి కనిపిస్తే సూది తీస్తారు. నాకేం వద్దు విశ్రాంతి తప్ప" అంది నవ్వుతూ. "అయితే పడుకో. ఉదయం చూస్తాను" అంటూ పక్కపై వాలేడు ఆమె నవ్వులో శ్రుతికలుపుతూ.

2

ఉదయాన్నే కాలకృత్యాలు ముగించి, హాస్పటల్‌కు బయలుదేరాడు శేఖర్. జానకి యింకా లేవలేదు. ఆమె ఒంటి మీద చెయ్యివేసి చూసి, పనిమనిషిని పిల్చి

వప్పగించి అవసరమయితే హాస్పటల్‌కు ఫోను చెయ్యమన్నాడు. వెళ్ళడంతోటే రోగులందరినీ పరామర్శించి, రౌండు పూర్తి చేసుకుని, రాత్రి వచ్చిన స్పెషల్ కేసున్న గదిలోకి వెళ్ళాడు. లేవడానికి శక్తి లేకున్నా, గౌరవంగా చేయి కదిపి ఊరుకుంది. తనని చూడడంతో నేకళ్ళలో నీళ్ల పెట్టుకుంది ఆమె. ఉయ్యాల్లోవున్న బాబును చూశాడు. పుష్టిగా, తెల్లగా వున్న పసివాడు నిబ్బరంగ పడుకున్నాడు. చిరునవ్వుతో ముందుకు వ్రాలి ఆ బాబుని చూచి తృప్తిపడ్డాడు. ఆమె చెయ్యి పట్టుకుని నాడి చూశాడు.

"నన్నెందుకు బ్రతికించారు డాక్టర్?" ఆమె అంటోంది.

"చావటానికి మేమంతా ఎందుకమ్మా–ఏం ఫరవాలేదు–విశ్రాంతి తీసుకో. మళ్ళీ వస్తాను. నీ పేరేమిటి?"

"నిర్మల."

"బాగుంది" తన రూంలోకి దారి తీశాడు శేఖర్. ఇంతలో తన ఫ్రెండు రాజు వచ్చాడు. కరచాలనం చేసుకుని యిద్దరూ కబుర్లలో పడ్డారు.

"రాత్రి నీ ఫోను వచ్చేసరికి యాక్సిడెంటు కేసు ఒకటి వచ్చింది. దానికి అటెండయి, నీ దగ్గరకు వద్దామనుకున్నా. ఇంతలో తొందర్లేదు ఉదయం రమ్మని ఫోను చేశావు. ఏమయింది" అడిగాడు శేఖర్‌ని.

"ఏం లేదోయ్. డెలివరీ కేసొకటి ప్రమాదస్థితిలో వచ్చింది. అవసరమైతే నీకు ఫోనుచేసి రప్పించి నీ సహాయంతో అపరేషను చేద్దామనుకున్నాను. ఈలోగా ప్రమాదం లేకుండా, ఆపరేషన్ అవసరం లేకుండానే ఒడ్డెక్కింది." అన్నాడు శేఖర్. అవునన్నట్లు ఫోను మ్రోగింది.

ఫోన్ అందుకున్నాడు శేఖర్. మాట్లాడేడు.

"ఏవిటోయ్, ఫోన్? మా సిస్టర్ నిన్ను వేగం రమ్మంటోందా"

"అవును రాజూ. జానకికి నిన్నటి నుంచీ జ్వరం...."

"అరె....అయితే వెంటనే వెళ్ళుమరి"

"వీలుచూసుకుని యింటికి రావోయ్ రాజూ."

"అలాగే. మా సిస్టర్‌ని చూడ్డానికి వస్తాగా" అంటూ వెళ్ళిపోయాడు రాజు. రాజుని సాగనంపి వెనుదిరిగిన శేఖర్‌కి "నమస్కారమండీ" అన్న మాటలు వినిపించాయి. రాజారావుగారు. "ఓ! మీరా.... మీ అమ్మాయిని బాబుని చూడండి... హాయిగా వున్నారు. మరేం బెంగలేదు. రెండుమూడు రోజుల్లో డిస్చార్జి చేస్తాను. తీసుకెళ్ళవచ్చు" అన్నాడు శేఖర్ తన సీట్లో కూర్చుంటూ.

"అమ్మాయిని యిప్పుడే చూసి వస్తున్నాను డాక్టర్. రాత్రి పరిస్థితి చూస్తే నాకు భయంవేసిందండీ. ఎలాగయినా మీ చేతి చలవవల్ల మా పిల్లకి ప్రమాదం

లేకపోయినా, విచారం బయటకు రానీయడు తాను. జానకికీ విషయం తెలీనివ్వకుండా మెలకువగా కాలాన్ని గడుపుకొస్తున్నాడు. తన విచారాన్ని తెలియనీకుండా తన గుండెల్లో పిల్లలు కలగలేదనే వేదనను కుక్కుకుంటూ, మనసులోనే బాధపడుతుందామె. ఆమెకు ఎంత సహనం! ఆలోచిస్తున్న [illegible]కు జానకి రాక తెలియలేదు. పక్కలు సర్ది, లోపలకి పిలిచిన ఆమెను చూస్తే ఆ ఆదరణకు అనిర్వచనీయమైన అనుభూతి కల్గుతుంది తనకు.

"ఏమిటండీ, వచ్చిన దగ్గర్నుంచీ ఒకటే ఆలోచనలు? కేసేదయినా ప్రమాదస్థితిలో వుందా?" అంది దగ్గరకి వచ్చి.

"లేదు జానకీ."

"మరి ఏమిటీ మౌనం, పరధ్యానం?"

"నువ్వు వచ్చేవరకు ఏంతోచక అలా వున్నానంతే. భోంచేసావా!"

"లేదండీ. వంట్లో కొంచెం నలతగా వుంది. అంతే."

"ఇంజక్షన్ యిచ్చేదా?" అన్నాడు తక్షణ.

"మీ డాక్టర్లకు రోగి కనిపిస్తే సూది తీస్తారు. నాకేం వద్దు విశ్రాంతి తప్ప" అంది నవ్వుతూ. "అయితే పడుకో. ఉదయం చూస్తాను" అంటూ పక్కపై వాలేడు ఆమె నవ్వులో శ్రుతికలుపుతూ.

2

ఉదయాన్నే కాలకృత్యాలు ముగించి, హాస్పటల్‌కు బయలుదేరాడు శేఖర్. జానకి యింకా లేవలేదు. ఆమె ఒంటి మీద చెయ్యి వేసి చూసి, పనిమనిషిని పిల్చి

వప్పగించి అవసరమయితే హాస్పటల్‌కు ఫోను చెయ్యమన్నాడు. వెళ్లడంతోనే రోగులందరినీ పరామర్శించి, రౌండు పూర్తి చేసుకుని, రాత్రి వచ్చిన స్పెషల్ కేసున్న గదిలోకి వెళ్ళాడు. లేవడానికి శక్తి లేకున్నా, గౌరవంగా చేయి కదిపి ఊరుకుంది. తనని చూడడంతోనే కళ్ళలో నీళ్లు పెట్టుకుంది ఆమె. ఉయ్యాల్లో వున్న బాబును చూశాడు. పుష్టిగా, తెల్లగా వున్న పసివాడు నిబ్బరంగ పడుకున్నాడు. చిరునవ్వుతో ముందుకు వ్రాలి ఆ బాబుని చూచి తృప్తిపడ్డాడు. ఆమె చెయ్యి పట్టుకుని నాడి చూశాడు.

"నన్నెందుకు బ్రతికించారు డాక్టర్?" ఆమె అంటోంది.

"చావటానికి మేమంతా ఎందుకమ్మా- ఏం ఫరవాలేదు-విశ్రాంతి తీసుకో. మళ్ళీ వస్తాను. నీ పేరేమిటి?"

"నిర్మల."

"బాగుంది" తన రూంలోకి దారి తీశాడు శేఖర్. ఇంతలో తన ఫ్రెండు రాజు వచ్చాడు. కరచాలనం చేసుకుని యిద్దరూ కబుర్లలో పడ్డారు.

"రాత్రి నీ ఫోను వచ్చేసరికి యాక్సిడెంటు కేసు ఒకటి వచ్చింది. దానికి అటెండయి, నీ దగ్గరకు వద్దామనుకున్నా. ఇంతలో తొందర్లేదు ఉదయం రమ్మని ఫోను చేశావు. ఏమయింది" అడిగాడు శేఖర్‌ని.

"ఏం లేదోయ్. డెలివరీ కేసొకటి ప్రమాదస్థితిలో వచ్చింది. అవసరమైతే నీకు ఫోనుచేసి రప్పించి నీ సహాయంతో ఆపరేషను చేద్దామనుకున్నాను. ఈలోగా ప్రమాదం లేకుండా, ఆపరేషన్ అవసరం లేకుండానే ఒడ్డెక్కింది." అన్నాడు శేఖర్. అవునన్నట్లు ఫోను మ్రోగింది.

ఫోన్ అందుకున్నాడు శేఖర్. మాట్లాడేడు.

"ఏవిటోయ్, ఫోన్? మా సిస్టర్ నిన్ను వేగం రమ్మంటోందా"

"అవును రాజూ. జానకికి నిన్నటి నుంచీ జ్వరం...."

"అరె....అయితే వెంటనే వెళ్ళుమరి"

"వీలుచూసుకుని యింటికి రావోయ్ రాజూ."

"అలాగే. మా సిస్టర్‌ని చూడ్డానికి వస్తాగా" అంటూ వెళ్ళిపోయాడు రాజు. రాజుని సాగనంపి వెనుదిరిగిన శేఖర్‌కి "నమస్కారమండీ" అన్న మాటలు వినిపించాయి. రాజారావుగారు. "ఓ! మీరా.... మీ అమ్మాయిని బాబుని చూడండి... హాయిగా వున్నారు. మరేం బెంగలేదు. రెండుమూడు రోజుల్లో డిస్చార్జి చేస్తాను. తీసుకెళ్ళవచ్చు" అన్నాడు శేఖర్ తన సీట్లో కూర్చుంటూ.

"అమ్మాయిని యిప్పుడే చూసి వస్తున్నాను డాక్టర్. రాత్రి పరిస్థితి చూస్తే నాకు భయంవేసిందండీ. ఎలాగయినా మీ చేతి చలవవల్ల మా పిల్లకి ప్రమాదం

తప్పింది. చాలా కృతజ్ఞుడ్ని డాక్టర్" అన్నారు రాజారావుగారు చేతులుజోడిస్తూ.

"నాలో ఏముందండీ — అది నా కర్తవ్యం. అంతే."

ఓ క్షణం నిశ్శబ్దం, వారి మధ్య.

"డాక్టర్—మీతో ఓ విషయం మాట్లాడాలి."

"అలాగే మాట్లాడదాం. వుంటారు కదా?" అని పేషెంట్లను చూడ్డానికి ఉపక్రమించాడు శేఖర్. పేరు పేరునా పలకరిస్తూ వారితో మాట్లాడుతూవుంటే అనురాగంతో, కృతజ్ఞతతో వారి మనసు నిండిపోతోంది — రోగులకు అనురాగమే అవధి అన్నట్టు. "పిల్లా పాపల్తో పది కాలాలపాటు సుఖంగా వుండాలి బాబూ మీలాంటి పెద్దోళ్లు" అంటోంది ఒక ముసిలావిడ.

ఆవిడ మాటలు వినిపించి, శేఖర్ భారంగా నిట్టూర్చి అక్కడ నుండి కదిలాడు.

3

ఆత్రుతగా యిల్లు చేరిన శేఖర్ జానకికి దగ్గరగా కూర్చొని చేయి వేసి చూసాడు. జ్వరం హెచ్చుగా వుంది. అల్మైరాలోంచి మాత్ర తెచ్చి ఆమెను లేపాడు.

"జానకీ !"

బరువుగావున్న కళ్ళను ఎత్తలేక పోతోంది జానకి. 'ఆ....' అంటూ శేఖర్ చేతి ఊతతో కూర్చుంది. "మాత్ర వేసుకో".

"ఆహారం ఏం తీసుకున్నావు ?"

"ఏం లేదండీ.... కాఫీ త్రాగాను. మీరు భోజనం చేయండి."

ఆయా పార్వతమ్మ వడ్డించగా భోజనం ముగించాడు శేఖర్. ఆ యింట్లో వంట మొదలు అన్ని పనులు చేసేది ఆవిడే. ఇద్దరికీ ఆమె మీద బాగా నమ్మకం.

అన్నం తింటూవుంటే పార్వతమ్మ చెప్పింది—జానకి నిన్న సాయంత్రం పేరంటానికి వెళ్ళి వెంటనే వచ్చేసిందిట. అప్పట్నుంచీ ఏడుస్తూ సాయంత్రం అంతా చాలాసేపు గడిపిందట... 'జానకికి మనసుకేం కష్టం కలిగిందో,' అనుకున్నాడు శేఖర్.

భోజనం ముగించి జానకి దగ్గరకు వెళ్ళి కూర్చున్నాడు. అలాగే పడుకుందామె. 'సాయంత్రం అడగొచ్చులే' అనుకున్నాడు.

ఐదు గంటలయినా లేవలేదామె. "హాస్పటల్‌కు ఒకసారి వెళ్లొస్తే చాలు" అనుకుని బయల్దేరుతూ, తానొచ్చేవరకూ వుండమని పార్వతమ్మతో చెప్పి బయలుదేరాడు శేఖర్.

జానకికి జ్వరం తగ్గలేదు. రెండు మూడు రోజులయినా ఆ విషయం అడగలేకపోయాడు.

4

ఆరోజు హాస్పటల్‌కి వెళ్ళేసరికి రాజారావుగారు కూర్చున్నారు దిగులుగా.

"ఏమండీ రాజారావుగారూ-రేపు మీ పిల్లను, బాబును తీసుకెళ్లొచ్చు....మరేం బెంగలేదు" అన్నాడు శేఖర్.

రాజారావుగారు దైన్యంతో చూస్తూ అన్నారు: "అక్కడే వుంది డాక్టర్-చిక్కు".

"చిక్కేమిటండీ" ఆశ్చర్యంగా అడిగాడు శేఖర్.

"డాక్టర్-మీరు చెప్పండి-తల్లి లేని నా నిర్మలను ప్రాణానికి ప్రాణంగా కళ్ళల్లో వత్తులు పెట్టుకుని పెంచాను. చదువుకని కాలేజీలో పెడితే ఇలాంటి అప్రతిష్ఠ పని చేసింది. కాలాతీతమయే వరకు నాకేం తెలియలేదు డాక్టర్.... అబార్షన్ చేయిస్తే ప్రాణానికి ముప్పు వస్తుందన్నారు మీలోటివాళ్ళు. ఇంత వరకు మా పల్లెటూరు వెళ్ళకుండా ఇక్కడే మకాంపెట్టి గడుపుకొచ్చాను. ఇప్పుడు పసిపిల్లడితో మా పల్లెటూరు వెళ్తే....బ్రతకనిస్తారా, చెప్పండి."

"అంటే....మీ ఉద్దేశం...."

"ఏంలేదు డాక్టర్-పిల్లవాడిని ఏ కాన్వెంటులోనో, అనాధ శరణాలయంలోనో పెట్టి పెంచాలనీ, ఆమె పెళ్ళి చేయాలనీ- నాకు డబ్బుకి కొదవలేదు డాక్టర్-కాని నిర్మల ఒప్పడంలేదు-ఆమె పిల్లవాడ్ని విడువలేదుట. అయితే ఇక్కడే ఉండి శాశ్వతంగా...." అతని కంఠం రుద్ధమయింది. మరి చెప్పలేకపోయాడు.

"ఊరుకోండి. నే చెప్తా" అంటూ అతని వెంట నిర్మల దగ్గరకి వచ్చాడు శేఖర్.

శేఖర్‌ని చూస్తూనే నమస్కారం చేసింది నిర్మల.

"ఏమమ్మా-ఏమయింది. నాన్నగారిని కష్టపెడుతున్నావ్" అన్నాడు శేఖర్.

కన్నీళ్ళతో ముఖం ప్రక్కకు తిప్పుకొని మాట్లాడలేదామె.

"నీ పిల్లవాడికేమమ్మా.... ఎవరూ పెంచవద్దు-నేను పెంచుతా - ప్రాణంతో సమానంగా చూస్తా. ఆయన చెప్పినట్లు పెళ్ళిచేసుకొని...."

"ఎవరిని డాక్టర్...." ఆమె గొంతు ఉద్విగ్నంగా వణుకుతోంది.

"నువ్వు కోరినవాడిని....నీ శీలాన్ని ప్రతిఫలంగా పుచ్చుకున్నవాడిని ... చెప్పమ్మా వాడెవడో-నీకేం బెంగలేదు... మీ నాన్నగారికి ఆస్థి అంతస్తూ వున్నాయి. అన్నింటికీ మించిన అధికారం ఉంది. నీ సుఖంకోసం ఏ పనికీ ఆయన వెనుకాడరమ్మా.... నీలాంటి యువతులే న్యాయానికి గీటురాళ్ళలా నిలవాలమ్మా" అన్నాడు ప్రేమగా!

ఆమెలో చలనం, చైతన్యం కలిగాయి.

"ఇదంతా జరిగేదేనా డాక్టరుగారూ..."

"తప్పక-నా శక్తి వంచనలేకుండా సాయంచేస్తా...భయపడకమ్మా" అంటూ ఆమె తలమీద ప్రేమగా నిమురుతూ అన్నాడు.

"చావు ఒక పర్యాయమేనమ్మా జీవికి. పిరికితనం క్షణక్షణానికీ చావు తల్లీ జీవితానికి" అంటూ ఆమె కన్నీళ్ళు తుడిచాడు.

కన్నీటి చారలతో, కరిగిపోయిన గుండెతో, మూర్తీభవించిన శోకదేవతలా ఉందామె.

రాజారావుగారి కేవో పట్టుదల, కార్య దీక్షపై తలంపు కలిగాయి. పిడికిలి మూసి శ్వాస గట్టిగా వదిలారు.

"ఏమంటావు, చెప్పు నిర్మలా ?"

చిగురించిన ఆశతో నిర్మల తలూపింది.

తృప్తిగా నిట్టూర్పు విడిచాడు తను.

5

జ్వరం తగ్గలేదు జానకికి. మరీ నీరసంగా పాలిపోయింది ముఖం. చెక్కిళ్లు ముందుకు వచ్చాయి. పేలవంగా ఉన్నాయి కళ్ళు. నిరాశ కొట్టొచ్చినట్లుంది ఆమెలో. ఆమె ప్రక్కగావచ్చి కూర్చు న్నాడు. 'రెండు మూడు రోజులకే యిలాగయిందేమిటి' అనుకున్నాడు.

"ఎలాగుంది జానకీ నీ ఒంట్లో ?"

ఆమెలోవున్న ఆవేదనను తెలుసుకోవా లనే అన్నాడామాట.

"నీరసంగా ఉందండీ— పరవాలేదు లెండి, రెండుమూడు రోజులలో అదే సర్దుకుంటుంది" అంది పేలవంగా.

"అలాగనకు జానకీ, ఏదో తెలీని బాధ నీలో నువ్వే దాచుకుంటున్నావు. నాతో చెప్పరాదూ!" అన్నాడు లాలనగా.

"ఏముందండీ, ఎవరితో చెప్పినా ఏమంత తీరేదా, ఎవరయినా తీర్చేదా—" అంది నిస్పృహతో.

"జానకీ! నీ మాట ఎప్పుడయినా

కాదన్నానా_నీ మనస్సుకు కష్టం కలిగించేలా ప్రవర్తించేనా? నువ్వు కష్టపడితే నేను మాత్రం బాధపడనూ! చెప్పు జానకీ_నువ్వేం చేయనున్నా చేస్తా....ఏం కోరినా తీరుస్తా....నామీద నమ్మకం లేదా ?" అన్నాడు_ నిబ్బరంతో కూడిన దృఢ స్వరంతో.

"నేను చెప్పినట్లు చేస్తారా" అంది కళ్ల పెద్దవి చేస్తూ.

"నీ మీద వట్టు జానకీ....నీకోసం_నీ ఆనందం కోసం_ఏమయినా చేస్తాను" అన్నాడు ముందుకు వంగి.

"ఎవరినయినా ఓ అబ్బాయిని పెంచుకుందాం_తేగలరా ?"

పిడుగు పడ్డట్టయింది తలమీద శేఖర్‌కి.

"నువ్వు....ఎలాగనుకుంటే అలాగే చేదాం....ఇంతకీ నీ మనసులోని వ్యధ నాకు చెప్పవూ" అడిగేడు సూటిగా.

అతని అనురాగం, లాలన ఆమెని కదిపివేశాయి.

కన్నీళ్లు ఆగటం లేదు. తను కోరితే ఏమయినా చేయగల తత్వం అతనిది. "ఏం చెప్పాలి...." తటపటాయించింది కొంచెం.

దుఃఖాన్ని దిగమింగుకుంటూ పైట కొంగు అడ్డుపెట్టుకుంది చెప్పలేక_

"చెప్పు జానకీ_నా దగ్గర నీ కెందుకు సందేహం?" అన్నాడు.

"ఏమండీ, నాకు పిల్లల్ని పెంచడం తెలీదండీ ? ఎత్తుకోవడం రాదండీ_చెప్పండీ_నేను పిల్లల్ని ఆడించలేనా! నేను ముట్టుకుంటే పిల్లలు పెరగరండీ! నావి దిష్టి కళ్ళండీ_చెప్పండీ, నిజం చెప్పండీ_చెప్పరూ" అంటూ ఆవేదనతో ఊగిపోతోంది. కన్నీళ్లతో ద్రవించి పోతోంది. మెత్తని హృదయం ముక్కలై పోయిందామెలో. "మాట్లాడండీ_నాకు పిల్లలు లేనంత మాత్రాన నేనెందుకూ పనికిరానా" అంటూ చేతుల్తో ముఖం కప్పుకుని బావురుమంది.

"ఊరుకో జానకీ - ఎవరన్నారీ మాటలు_లేనిపోని ఆలోచనలతో బాధ పడుతున్నావు నువ్వు... ఇంతకీ ఒక పిల్లాడిని తెచ్చి పెంచుకుందాం అంటావు....అంతేనా...."

"అంతేనండీ....అంతే....మీకు సేవ చేస్తూ, మీ అనురాగంతో బ్రతుకుతూ, ఈ యిల్లు కదలకుండా ఆ బిడ్డతో కాలం గడపాలని...అంతే...ఈ చిన్ని కోరిక ...తీర్చలేరూ ?"

కదిలిపోయాడతను.

కొండకు గుద్దిన వాగులా రెండు పాయలై కన్నుల నుండి నీరు ప్రవహిస్తోంది ఆమెకు.

బూటు శబ్దంతో 'శేఖర్' అంటూ రాజు వచ్చాడంతలో.

నిశ్శబ్దంగా, దీర్ఘంగా ఆలోచనలో వున్న శేఖర్నీ, కన్నీళ్ళతో తడిసి ముద్దయిన జానకిని చూసి ఆశ్చర్యపోయాడు.

"ఏమమ్మా, నీ ఒంట్లో ఎలా ఉంది" అడిగేడు.

"రా తమ్ముడూ, నాకేం ఫరవాలేదు" దుఃఖాన్ని అణచుకునే ప్రయత్నం చేస్తూ అంది జానకి.

"ఏమిటో_మీ దంపతులిద్దరూ దీర్ఘాలోచనలోవున్నట్లు కనబడితే అదోలా వుంది" అన్నాడు రాజు_యిద్దర్నీ పరీక్షగా చూస్తూ.

"ఏం లేదు తమ్ముడూ! అశోక వృక్షాల్లా పెరిగిన మాకు చైతన్యం కలిగించడానికి కాయలే లేవు....పిల్లా పీచూలేని యింటికి ఎవరొస్తారు? ఎవరాదరిస్తారు చెప్పు? ఆ యింటిమీద కాకయినా వాలదు_ మనస్సులో కృంగిపోతూ నలుగురిలో వెల్తిగా బ్రతకాల్సి వస్తోంది."

"ఎవరయినా అన్నారా జానకీ నిన్నీ మాటలు" జానకివైపు తిరిగి అన్నాడు శేఖర్.

"సూటిగా ఎవరంటారండీ యిలాంటి మాటల్ని!" "మరి...."

"మొన్న యీ వీధిలోనే ఒకళ్ళింట్లో పిల్లాడిని ఉయ్యాలలో వేస్తున్నామని పేరంటానికి పిలిస్తే వెళ్ళడం కాస్త ఆలస్యమయింది ... "పిల్లాపీచు లేక పోయినా రావడానికీ ఆలశ్యమేనా!" అని వ్యాఖ్యానించేరండీ.... సర్దుకుని ఊరుకున్నాను....!"

"అలాగా!" బాధపడుతూ అన్నాడు శేఖర్.

"నే పట్టుకెళ్ళిన సామాన్లు తీసుకుని, ప్రక్కనపెట్టి వాయనమిచ్చారు_ప్రక్క గదిలోనున్న పెద్దావిడను కలుద్దామని లోపలి కెళ్ళాను.... ముత్తయిదువలు కొందరు...నేను...నేను లేననుకొని..." ఆమె మాటలు కంఠంలోనే ఉండి పోయాయి.

అతిప్రయత్నం మీద తనను తాను సంభాళించుకుని అందామె: "నావి దిష్టి కళ్ళని అన్నారండీ.... నాకు పిల్లల్ని ఎత్తుకోడం రాదుట. పలకరించడం రాదుట.... నా చేయి తగిల్తే పిల్లలు పెరగరుట_దిష్టి తీసి వాకిట్లో పారేయమన్నారండీ.... ఇంకా ఏవేవో అన్నారండీ....పిల్లలు లేని బ్రతుకు నాకెందుకిచ్చాడో ఆ దేవుడు...." వెక్కి వెక్కి ఏడుస్తోందామె.

"అక్కా....ఊరుకో....ఛ...ఎవరో ఏదో అన్నారని...." రాజు వారించేడు.

శేఖర్ ఆమె దుఃఖం చూసి బాధతో మెలితిరిగిపోయాడు. జరగకూడనిదేదో అదే జరిగిపోయింది....

ఎవరు వేశారీ గాలపురువ్వ, ఆమె హృదయానికి సూటిగా.... ఎందుకిలా జరగాలి...ఆమెను ఓదార్చాలి... ఆమెకు జీవితంపై మళ్ళా ఆశను చిగురింప చేయాలి...ఆమె ఆనందంతో తిరగాలి... అందుకు....అందుకు తనేం చెయ్యాలి? ఆమెకు నమ్మకం కలిగించాలి.... తప్పదు....

తటాలున ఓ నిర్ణయం తీసుకున్నాడు శేఖర్.

"జానకీ...."

"ఏమండీ?"

"నేనొక తప్పు చేశాను- మన్నించ గలవా చెప్పు?"

ఆమె ఒక క్షణం నిరుత్తర రాలయింది. వెంటనే అంది: "భగవంతుని లాంటి వారు మీరు-మీరు తప్పుచేస్తారా- చెప్పండి" అంది నిర్లిప్తంగా.

"లేదు- నీకు తెలియరాని తప్పు చేశాను జానకీ."

"నాకు మీ రెప్పుడూ ద్రోహం చెయ్య రండీ-నన్ను ఎప్పుడూ యీ విషయంలో నమ్మించలేరండీ మీరు-"

రాజు చప్పున కలుగజేసుకుంటూ అన్నాడు: "శేఖర్- ఇది సమయమేనా ఆ విషయం చెప్పడానికి" ఆపరేషన్ సంగతి చెప్తాడనే భయం కలిగింది రాజుకి.

"ఉండు రాజూ! ఎన్నాళ్ళు దాచినా దాగని సత్యాన్ని మరుగుపర్చడం ఎందుకు?"

అతని గుండె నిబ్బరానికి నిశ్చేష్టు డయ్యాడు రాజు.

జానకి ఆత్రతగా చూడసాగింది.

"నే నొకామెకు ద్రోహం చేశాను జానకీ-ఆవేశంతో నా కళ్ళు మూసుకు పోయాయి....జరగకూడని తప్పు జరిగి పోయింది-ఫలితంగా ఆమెకు కొడుకు పుట్టాడు-

"ఆమెను నీ స్థానంలో ఊహించుకో గలవా జానకీ- చెప్పు- నీ వలన జరిగే పనేనా యిది? చెప్పు జానకీ-"

అంతటి గాంభీర్యం శేఖర్‌లో ఎప్పుడూ చూడలేదామె.

రాజుకి అంతా అయోమయంగావుంది. అచేతనంగా కూర్చొని ఆలోచనల్లో పడ్డాడు. "ఇది.... ఇదెలా సంభవం? ఒక వేళ.... ఆపరేషన్ ఫెయిలయిందా... ఓ మైగాడ్...."

"ఏమండీ మీరు తప్పు చేస్తే నేను భరిస్తానండీ- సహిస్తానండీ- ఏనాడూ మీ సాన్నిధ్యంలో ఏలోటూ ఎరగనండీ నేను....మీరేం చేసినా నేను సహిస్తా నండీ...." అందామె ప్రేమతో, అనురాగంతో.

'అనురాగానికి అవధు లుంటాయా!' అనిపించింది శేఖర్‌కి ఆ క్షణంలో.

"ఆమె ఎక్కడుందండీ- నే వెళ్ళి తీసుకొస్తాను, చెప్పండీ- ఆమెకు అన్యాయం జరుగకూడదండీ." ఆమె హృదయ వైశాల్యానికి వెన్నలా కరిగి పోయాడతను.

"ఇంతకీ మీ కేంలోటు కనుక-ఆమెను తీసుకురండీ...."

"క్షమించు జానకీ! ఆమె .. "

"ఆమె....ఏమయిందండీ.... ఆత్మ హత్య చేసుకుందా! చెప్పరూ !"

"లేదు జానకీ- పురిట్లోనే పిల్లాడిని కని చనిపోయింది" అంటూ దుమాలుతో

కన్నీళ్ళు ఒత్తుకుని దూరంగా నిలబడ్డాడు వెనుదిరిగి.

"ఎంత పని జరిగిందండీ.... ఇంతకీ బాబు.... మీ ప్రతిరూపం.... బాబు ఎక్కడున్నాడండీ.... వాడ్ని సంతానంగా భావిస్తానండీ–నా కోరిక తీరా పెంచుతా" అంటూ లేవబోయింది.

"జానకీ!" అంటూ ఆమెను చేతులు పట్టుకుని పడుకోబెట్టాడు శేఖర్.

"ఏమండీ .. బాబును...."

"రేపు ఉదయం తెస్తాను. విశ్రాంతి తీసుకో".

* * *

జరుగుతున్నదంతా కలో, నిజమో తెలియడంలేదు రాజుకి. శరీరం వశంలో లేదు. 'ఇలారా' అంటూ శేఖర్‌ను వాకిటి ద్వారం దగ్గరకు తీసుకెళ్ళాడు.

ఇంత కాలానికి యింట్లోకి నవ్వుల పువ్వులు వెదజల్లే బాబు వస్తున్నాడనే ఆనందంతో జానకి తృప్తిగా గదిలోవున్న వెంకటేశ్వరస్వామికి నమస్కరించాలని వెళ్ళింది.

ఆమెకు వారి మాటలు చెవిని పడుతున్నాయి.

"శేఖర్–నువ్వు డాక్టరువే అనుకున్నాను యింతవరకూ–నువ్వు సరైన నటుడివిరా–నీకు ఆపరేషన్ చేసిన నన్ను కూడా నమ్మించావు– అనాధ బిడ్డకు తండ్రివి కావడానికి సిద్ధపడ్డావు–పిల్లలు కలగని నీ భార్యకి మాతృత్వం కలిగించావు– చెయ్యని తప్పుని తలమీద వేసుకుని అందర్నీ నమ్మించావు. మెప్పించావు... సరే... ఇంతకీ పిల్లవాడిని ఎక్కడ నుండి తెస్తావు" అన్నాడు రాజు సందేహంగా.

"హాస్పటల్లో ఉన్నాడు–నిర్మలవద్ద."

"నిర్మలా! ఆమె.... ఆమె ఎవరు?" కళ్ళు విప్పారాయి రాజుకి.

"ఏమో– ఆమె నా పేషెంట్‌గా చేరింది. బిడ్డని కని, రేపే డిస్చార్జి కాబోతోంది....అంతే....అంతే తెలుసు నాకామె గురించి."

ఇంకా ఏదో అడగబోతున్న రాజుకి 'ఉష్....మీ అక్క...'అంటూ మంచం వేపు చూపిస్తూ మౌనంగా వారించాడు శేఖర్.

"నీ విశాల హృదయానికి నా అభినందనలు శేఖర్" అంటూ రెండు చేతుల్తో గట్టిగా పెనవేసుకుని హత్తుకున్నాడు రాజు.

ఆ దృశ్యం కిటికీలో నుంచి ఆమె కళ్ళపడింది.

* * *

మర్నాడు–

బాబుని ప్రక్కలో వేసుకుని, మురిసిపోతున్న జానకి కళ్ళలో వేయి దీపాల వెలుగుచూసి పొంగిపోయాడు శేఖర్!